# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

గురువారం 19 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 19, 2023

KARIMNAGAR

పేజీలు : 16
PAGES




### గంగులకు బీఫాం

కార్పొరేషన్, అక్టోబర్ 18 : కరీంనగర్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ బుధవారం బీఫాం అందుకున్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్ ఆయనకు బీఫాం అందించి, ఆశీర్వదించారు.



### మీలో ఒకడిగా ఉన్నా.. ఆశీర్వదించండి

నేను కౌన్సిలర్‌గా, కార్పొరేటర్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా రాజకీయాల్లో ఉన్న. ఎలా ఉన్నా నేను మారలేదు. నా మనసూ మార లేదు. మీ అన్నగా, తమ్ముడిగా, బిడ్డగా మీలో ఒకడిగా.. మీతోనే ఉన్న. ఎవరికి ఏ ఆపద వచ్చినా మీ ముందున్న. ఇకపై కూడా మీతోనే ఉంట. మీకు సేవ చేసే భాగ్యం నాకు కల్పించండి. భారీ మెజార్టీతో మరోసారి ఆశీర్వదించండి. మీ దీవెనలతో మరింత ఉత్సాహంగా పనిచేస్త. కేసీఆర్, కేటీఆర్ మన వెంట ఉన్నరు. నిధులకు ఎలాంటి కొరత లేదు. ఇప్పటికే కరీంనగర్‌ను గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన. నేను గెలిస్తే కరీంనగర్‌ను గొప్ప నగరంగా తీర్చిదిద్దుత. మన కోసం, మన పిల్లల కోసం, మన రాష్ట్ర బంగారు భవిష్యత్ కోసం మూడోసారి కేసీఆరే ముఖ్యమంత్రి కావాలి.

**- మంత్రి గంగుల కమలాకర్**



కరీంనగర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

# గంగులకు పోటీ లేదు



### కరీంనగర్ నుంచే అగ్గి పుట్టాలి

తెలంగాణ ఉద్యమం, కేసీఆర్ నిరాహార దీక్ష ఈ గడ్డ మీదనే ప్రారంభమైంది. 2009 నవంబర్ 29న అల్గునూర్ చౌరస్తాలో కేసీఆర్ అరెస్ట్ అయినప్పుడు అంటుకున్న అగ్గి, రాష్ట్రం వచ్చే దాకా ఆరలేదు. ఇప్పుడు నవంబర్ 30న మళ్లీ కరీంనగర్‌లో అగ్గి రగలాలి. ఆ అగ్ని కీలల్లో కాంగ్రెస్, బీజేపీ దహించుకుపోవాలి.

**- మంత్రి కేటీఆర్**

### అందరినీ గెలిపించుకోవాలి

గంగులకు ఓటేస్తే సరిపోదు. వినోదన్నకు కూడా ఓటెయ్యాలె. చివరిసారి మోసం జరిగింది. ఈసారి అట్ల జరగొద్దు. మానకొండూర్, చొప్పదండి, ఎమ్మెల్యేలుగా రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్‌ను కూడా గెలిపించుకోవాలి. చుట్టాలు, దోస్తులకు అందరికీ ఫోన్లు చేసి దండం పెట్టి మరీ ఓట్లు అడగాలి.

**- మంత్రి కేటీఆర్**

- **భయపడి అటొకలు.. ఇటొకలు పారిపోతున్నరు**
- **ఆయనపై పోటీ అంటే పోచమ్మ గుడి ముందు కట్టేసిన పొట్టేలు లెక్కనే**
- **మరోసారి కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకరే**
- **బీఆర్‌ఎస్ అభ్యర్థులందరినీ ఆశీర్వదించాలి**
- **మూడు నెలల తర్వాత ఎంపీ ఎన్నికల్లో వినోద్ కుమార్‌ను గెలిపించాలి**
- **మీరు వేసే ప్రతి ఓటూ కేసీఆర్‌ను బలపరుస్తుంది**
- **గెలిచిన తర్వాత మరిన్ని పథకాలు**
- **చిల్లర రాజకీయాలు చేసెటోళ్ల మాటలు నమ్మద్దు**
- **బండి సంజయ్ ఎంపీగా గెలిచి చేసిందేమీ లేదు?**
- **కరీంనగర్ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కేటీఆర్**

..వివరాలు 5లో

కరీంనగర్‌కు మరోసారి కాబోయే ఎమ్మెల్యే గంగుల కమలాకరేనని, ఆయనపై పోటీ చేసేందుకు ఇతర పార్టీల నాయకులు భయపడుతున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ విమర్శించారు. గంగులపై పోటీ చేయాలంటే పోచమ్మ గుడి ముందు కట్టేసిన పొట్టేలులాగే ఉంటుందని, అందుకే కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఫాంలు తమకు వద్దంటే తమకు వద్దని తలో దిక్కు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. బుధవారం కరీంనగర్‌లోని ఎగ్జిబిషన్ మైదానంలో జరిగిన బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్‌కో.. బీజేపీకో ఓటేసి రాష్ట్రాన్ని ఢిల్లీ చేతిలో పెడదామా..? మన బీఆర్‌ఎస్ అభ్యర్థులకు ఓటేసి తండ్రి లాంటి కేసీఆర్ చేతిలో పెడదామా..? అని ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తప్పు చేసి 58 ఏండ్లు గోసపడ్డామని, ఇప్పుడు మరో తప్పు చేసి ఆ పరిస్థితులను పునరావృతం చేసుకోవద్దని అమాత్యుడు సూచించారు.

**-కరీంనగర్, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ)**



### గంగుల గెలుపు ఖాయం

కరీంనగర్ అభివృద్ధే గంగుల కమలాకర్‌ను గెలిపిస్తుంది. గంగులతో పోటీ పడేవారు ఎవరూ లేరు. ఆయన గెలుపు ఖాయం. ఈ సభకు వచ్చిన జనాన్ని చూస్తే ఆ విషయం స్పష్టమవుతున్నది. నేను ఇది గర్వంతో చెప్పడం లేదు. పచ్చి నిజాన్నే చెబుతున్న. ఈ రోజు వరకు కాంగ్రెస్ నుంచి ఎవరు పోటీ చేస్తారో ఎవరికి తెలువదు. బీజేపీ నుంచి పోటీ చేస్తమని చెప్పేవాళ్లు చేస్తామో లేదో అనే డైలామాలో ఉన్నరు. కాంగ్రెస్, బీజేపీ నాయకులను దరిదాపుల్లోకి రానియద్దు. ప్రజల కోసం పనిచేసే పార్టీ, ప్రజల కోసం పాటు పడే నాయకుడు ఎవరో గుర్తించాలి. మంచి నిర్ణయం తీసుకుని కేసీఆర్‌కు మరోసారి ఘన విజయాన్ని అందించాలి.

**- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్**

## ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ కష్టాల్లో తోడుంటా



హుజూరాబాద్‌లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పార్టీ నియోజకవర్గ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

- సాదుకుంటారో.. సంపుకుంటారో మీ ఇష్టం
- బీఆర్‌ఎస్ గెలుపు కోసం సైనికుల్లా పని చేయండి
- హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి
- కార్యకర్తలకు దిశానిర్దేశం

వివరాలు 3లో..

## మనసారా ఆశీర్వాదం

మధ్యపేజీలో..

- కరీంనగర్‌లో మంత్రి కేటీఆర్ సభ సక్సెస్
- జోష్ నింపిన ప్రసంగం
- పార్టీ శ్రేణుల్లో నయా జోష్
- వేలాదిగా తరలి వచ్చిన జనం
- మంత్రి గంగుల ప్రసంగిస్తుండగా హోరెత్తిన నినాదాలు



చొప్పదండి : ఆర్నకొండలో వృద్ధుడితో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

## దీవించండి..

### మరింత అభివృద్ధి చేస్తా

- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్
- చొప్పదండి మండలంలో విస్తృత ప్రచారం

వివరాలు 3లో..